రైతుబంధు డబ్బులు ఎప్పుడేస్తరు..?

- జడ్పీలో పంట సాయంపై ప్రస్తావించిన బీఆర్ఎస్ సభ్యులు
- సమాధానం చెప్పలేక మధ్యలోనే వెళ్లిపోయిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

సమావేశంలో బీఆర్ఎస్ జడ్పీటీసీ శ్రీనివాస్‌రావు, రఘునాథపల్లి కాంగ్రెస్ ఎంపీపీ వాగ్వాదం

జనగామ, మార్చి 1 (నమస్తే తెలంగాణ) : యాసంగి సీజన్ ముగిసిపోతున్నా రైతుబంధు డబ్బులు అకౌంట్లలో ఎప్పుడు వేస్తారో చెప్పాలని పలువురు జడ్పీటీసీ సభ్యులు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి సమక్షంలో వ్యవసాయశాఖ జిల్లా అధికారిని నిలదీశారు. శుక్రవారం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం గిరిబోయిన భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగింది. జిల్లా అధికారులు ప్రొటోకాల్ పట్టించుకోవడంలేదని, అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల సమాచారం ఇవ్వడంలేదని సభ్యులు మండిపడ్డారు. రైతుబంధు సాయం ఎప్పటి వరకు ఇస్తారో స్పష్టం చేయాలని పాలకుర్తి, తరిగొప్పుల జడ్పీటీసీలు పుస్కూరి శ్రీనివాస్‌రావు, ముద్దసాని పద్మజారెడ్డి, జనగామ, పాలకుర్తి ఎంపీపీలు మేకల కళింగరాజు, నాగిరెడ్డి డీఏవోను నిలదీశారు. దీనిపై పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి జోక్యం చేసుకుంటూ జిల్లాలో ఇప్పటి వరకు లక్ష మంది రైతులకు సాయం అందిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ డబ్బులు అందుతాయని, గతం లో ఇష్టానుసారంగా రైతుబంధు వేశారని ఆరోపించారు. దీనిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ జడ్పీటీసీలు ఎమ్మెల్యేతో వాగ్వాదానికి దిగారు. కాంగ్రెస్ పాలనలో చేపట్టే కార్యక్రమాలను యశస్వినీరెడ్డి చెబుతుండగా బీఆర్ఎస్ సభ్యులు అడ్డుతగలడంతో ఆమె అసహనానికి గురై సమావేశంలో మధ్యలోనే వెళ్లిపోయారు. సభ్యులు అడిగిన అంశాలకు సమాధానం చెప్పకుండా ఎమ్మెల్యే వెన్నుచూపి మధ్యలోనే వెళ్లిపోయారని దేవరుప్పుల జడ్పీటీసీ భార్గవి ఆరోపించారు.

సేవాలాల్ ఆశయాలను కొనసాగించాలి

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 1 : బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ ఆశయాలను కొనసాగించాలని లంబాడి ఐక్య వేదిక(లైవ్) స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా రవీందర్‌నాయక్ కోరారు. శుక్రవారం మండలంలోని చంద్రు తండాలో మేరామా గుడి మందు సంత్ సేవాలాల్ 285 జయంతి ఉత్సవాలను నిర్వహించారు. అనంత రం తండా వాసులతో కలిసి సే వాలాల్ మహరాజ్ చిత్రపటాని కి పూలమాల వేసి మొక్కులు చె ల్లించారు. పూ జారి బానోత్ మంగ్యా, ఎంపీటీసీ లలితాశ్రీనివాస్, భూ క్యా హము, భూక్యా హరణ్, మాలోత్ శంకర్, రోహిత్, రమేశ్, గణేశ్, బానోత్ సంతోష్, లక్ష్మణ్, సంపత్, కమలాకర్, రాజు, భూక్యా వినయ్, నునావత్ లచ్చి రాం, శ్రీనివాస్, రంగమ్మ పాల్గొన్నారు.

'హామీలు నెరవేర్చని కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి'

జనగామ, (నమస్తే తెలంగాణ), స్టేషన్‌ఘన్‌పూర్/పాలకుర్తి రూరల్, మార్చి 1 : ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వ మెడలు వంచాలని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్ అన్నారు. శుక్రవారం జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తిలో నిర్వహించిన బీజేపీ విజయ సంకల్ప యాత్రలో జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈటల మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడు నెలలవుతున్నా ఆసరా పింఛన్లను పెంచలేదన్నారు. మహాలక్ష్మీ పథకంలో తెల్లరేషన్‌కార్డున్న మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్న హామీ నెరవేరలేదన్నారు. మహిళల కోసం ప్రధాని మోదీ 33శాతం రిజర్వేషన్ అమలుకు చట్టం తెచ్చారని ఆయన తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలని కోరారు. వరంగల్ నగర మాజీ మేయర్ డాక్టర్ టీ రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ బీజేపీని గెలిపించాలని దశాబ్దాలకాలంగా వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రజలను కోరుతున్నా ఆదరించడంలేదని ఆవేదన చెందారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ప్రకాశ్‌రెడ్డి, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, మాజీ మంత్రి జీ విజయరామారావు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, **MOHAMMED YAKUB PASHA** (New Name), previously called **MOHAMMED YAKOOB PASHA** (Old Name), R/o. H.No. 3-27, Thirumalayapally Village, Rayaparthy Mandal, Warangal Dist.-506314, Telangana State, India. solemnly declare.

CHANGE OF NAME
I, **MANDA TREASA LORUHAMAH, D/o. MANDA SYDNEY,** R/o. MC-52, Manjur Nagar, Jayashankar Bhupalpally, Telangana. My mother Name is **VELPULA KARUNAVATHI** alias **MANDA KARUNAVATHI** is one and the same vide affidavit Dt. 27-02-2024 before public for all further purposes.

PLOT FOR SALE

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనవైతన్య, మౌంట్ ఒపేరా, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

CHANGE OF NAME
★I, **KONA SRIKAR** (New Name), previously called **KONBOINA SRIKER** (Old Name), R/o. H.No. 2-5-615, Choti Masjid, Subedari, Hanumakonda Dist.-506001, T.S., India, and solemnly decalre.
NTW-16924

★I, **FARZANA SULTANA, R/o. H.No. 2-50/C,** Bhimaram, Hasanparthy Mandal, Hanamakonda, TS. I have Changed My Name as FARZANA BEGUM, W/o. Mohammed Akther Hussain.
NT-328057

B.SC NURSING ADMISSIONS

★B.Sc, Nursing (Boys & Girls) Admissions are Available 2023-2024, at MEDHA INSTITUTE of Nursing & Diagnostic Sciences, Near Relief Hospital, Paidipally, Warangal. NO EAMCET, NO NEET Only 10+2. Contact (or) Whatsapp: **8801456289 & 7675882992.**
NTW-0353

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

పెంబర్తి వద్ద కేటీఆర్‌కు స్వాగతం పలికేందుకు వచ్చిన నేతలు, కార్యకర్తలతో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

పెంబర్తి వద్ద కేటీఆర్ బృందానికి స్వాగతం పలికేందుకు తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు

దేవరుప్పుల నుంచి మేడిగడ్డకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్‌లో కార్యకర్తలకు కరచాలనం చేస్తున్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

బీఆర్ఎస్ బృందానికి ఘన స్వాగతం

- పెంబర్తికి తరలివచ్చిన పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు
- మేడిగడ్డకు వెళ్తున్న కేటీఆర్‌కు ఘన స్వాగతం
- 'జై కేసీఆర్.. జై కేటీఆర్.. జై పల్లా..' అంటూ నినాదాలు
- ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖద్వారం గులాబీమయం

రఘునాథపల్లిలో కేటీఆర్‌కు స్వాగతం పలికేందుకు వేచి ఉన్న బీఆర్ఎస్ శ్రేణులు

లింగాలఘనపురం : కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న గుడి వంశీధర్‌రెడ్డి

జనగామ రూరల్, మార్చి 1 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు నేతృత్వంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, నాయకులు శుక్రవారం మేడిగడ్డ, అన్నారం బరాజ్‌లను సందర్శించేందుకు వెళ్తుండగా వరంగల్ ఉమ్మడి జిల్లా ముఖద్వారం పెంబర్తి వద్ద పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ నుంచి బస్సుల్లో బయలుదేరిన బృందానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఘన స్వాగతం పలికారు. కార్యకర్తలు జై కేసీఆర్.. జై కేటీఆర్.. జై పల్లా.. అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు వాస్తవాలను తెలియచేసేందుకే కేటీఆర్, హరీశ్‌రావు బృందం మేడిగడ్డ, అన్నారం బరాజ్‌ల సందర్శనకు వెళ్తున్నదని తెలిపారు. అనంతరం వీటిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఉంటుందన్నారు. మేడిగడ్డ బరాజ్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టి ప్రజలకు వాస్తవాలు తెలియజెప్పి వారి కుయుక్తులను ఎండగడతామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జనగామ వీరేందర్‌రెడ్డి, బక్క నాగరాజు యాదవ్, గద్దల నర్సింగరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, జిల్లా నాయకులు ఇర్రి రమణారెడ్డి, పూర్ణచందర్, గదరాజు చందు, మార్కెట్ మాజీ చైర్మన్లు బాల్లె సిద్ధిలింగం, గాడిపల్లి ప్రేమలతారెడ్డి, బండ పద్మ యాదగిరిరెడ్డి, బాల్లె విజయ, ఎంపీపీలు గోవర్ధన్, అంకుగారి శ్రీధర్ రెడ్డి, బీఆర్ఎస్ జనగామ, బచ్చన్నపేట మండలాల అధ్యక్షులు బైరగోని యాదగిరి గౌడ్, చంద్రారెడ్డి, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు చినబోయిన రేఖ, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షురాలు బొల్లం శారద, నాయకులు బూరెడ్డి ప్రమోద్‌రెడ్డి, ఎడ్ల శ్రీనివాస్, నిమ్మల స్వామి తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి : మేడిగడ్డకు వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు రఘునాథపల్లిలో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి.

ఈ సందర్భంగా కేటీఆర్ అభివాదం చేయగా నాయకులు, కార్యకర్తలు జై కేసీఆర్.. జై కేటీఆర్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బొల్లం అజయ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేశ్‌యాదవ్, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు మారుజోడు రాంబాబు, మాజీ ఎంపీపీ వై కుమార్‌గౌడ్, నాయకులు చెంచు రమేశ్, నామాల బుచ్చయ్య, బండి యాదగిరిగౌడ్, మేకల మురళీ, ముసిపట్ల అశోక్, దొనికెల రమాదేవి, శాతరాసి నరేశ్, మూడు తిరుపతి పాల్గొన్నారు.

కేటీఆర్‌కు ఘన స్వాగతం...

లింగాలఘనపురం, మార్చి 1 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుక్రవారం మేడిగడ్డలోని బారాజ్‌ను పరిశీలించేందుకు వెళ్తుండగా నెల్లుట్ల బైపాస్ వద్ద జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. సర్వీసు రోడ్డుపై ప్రచార వాహనంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్సీ పోచంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ పసునూరి దయాకర్ రాగా వారికి సైతం స్వాగతం పలికారు.

మేడిగడ్డకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

దేవరుప్పుల, మార్చి 1: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పిలుపుమేరకు పార్టీ శ్రేణులు శుక్రవారం మేడిగడ్డకు తరలివెళ్లాయి. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాలతో పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, జిల్లా నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, బస్వ మల్లేశ్ నేతృత్వంలో అన్ని గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు వేర్వేరు వాహనాల్లో మేడిగడ్డకు వెళ్లారు. వీరిలో చింత రవి, కొల్లూరు సోమయ్య, కొత్త జలేందర్‌రెడ్డి, ధరావత్ రాంసింగ్, సుడిగెల హనుమంతు, ఇంటి మల్లారెడ్డి, కుతాటి నర్సింహులు, వంగ అర్జున్, దయాకర్‌రెడ్డి, కారుపోతుల భిక్షపతి, వర్రె మధు, కాడబోయిన యాదయ్య, గేమానాయక్, గోపాల్‌దాస్ మల్లేశ్, మోహన్, పానుగంటి కృష్ణ ఉన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్ : కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ చేస్తున్న విష ప్రచారంలో నిజం లేదని బీఆర్ఎస్ నేతలు స్పష్టం చేశారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు నేతృత్వంలోని బృందం శుక్రవారం మేడిగడ్డకు వెళ్తుండగా స్టేషన్‌ఘన్‌పూర్‌లో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం తెలుపగా, కేటీఆర్ బీఆర్ఎస్ శ్రేణులకు చేతులు కలుపుతూ కృతజ్ఞతలు తెలిపారు. జై కేసీఆర్, జై కేటీఆర్, జై కడియం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బెలిదె వెంకన్న, చింతకుంట్ల నరేందర్‌రెడ్డి, నీల గట్టయ్య, ఎంపీటీసీలు బూర్ల లతా శంకర్, రజాక్ యాదవ్, గన్ను నర్సింహులు, రజాక్ యాదవ్, చిల్పూరు మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి, రాపోలు మదుసూధన్‌రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు గట్టు రమేశ్, పల్లె రవి, మంద రాజు, సట్ల సురేశ్, గట్టు మనోహర్, జీడి రమేశ్, కనకం రమేశ్ పాల్గొన్నారు.

కొడకండ్లలో..

కొడకండ్ల : మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు మేడిగడ్డ, అన్నారం బరాజ్‌ల సందర్శనకు వెళ్తున్న బీఆర్ఎస్ ప్రతినిధుల బృందానికి మండలంలోని పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిందె రామోజీ ఆధ్వర్యంలో కొడకండ్ల మండల నాయకులు మేడిగడ్డ ప్రాజెక్టు వద్దకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్ పేరం రాము, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు పసునూరి మధుసూదన్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ అసీఫ్, మండల యూత్ అధ్యక్షుడు దేశగాని సతీశ్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్యా మంగ్యానాయక్, ఎండీ షన్న, నరేశ్, వెంకన్న, యాదగిరి, శోభన్, ఉపేందర్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో మాక్ పోలింగ్

నర్మెట మోడల్ స్కూల్, వనపర్తి హైస్కూల్‌లో ఓటేస్తున్న విద్యార్థులు

జనగామ రూరల్, మార్చి 1: మండలంలోని గానుగుపహాడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. భారత ఎన్నికల సంఘం రూపొందించిన సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్(స్వీప్)ను నిర్వహించారు. 8మంది విద్యార్థులు పోటీలో పాల్గొనగా 130 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. విద్యార్థి బండ మహేశ్‌కు అత్యధికంగా 46 ఓట్లు రావడంతో అతన్ని విజేతగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఓటు ప్రాధాన్యతను ఉపాధ్యాయులు వివరించారు. హెచ్ఎం వంగాల రాజేందర్, ఉపాధ్యాయులు కీర్తి రమేశ్, టీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

నర్మెటలో..

నర్మెట : ప్రజాస్వామ్యానికి ఎన్నికలు కీలకమైనవని నర్మెట మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శరత్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించారు. ఓటు ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వేముల సదానందం, ఉపాధ్యాయులు శ్రీశైలం, సుజాత, మంజుల, యాకస్వామి, పాల్గొన్నారు.

ఎన్నికల విధానంపై అవగాహన

లింగాలఘనపురం : ఎన్నికల విధానంపై మండలంలోని వనపర్తి హైస్కూల్‌లో శుక్రవారం మాక్ పోలింగ్ నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. పదో తరగతి విద్యార్థినులు ప్రియాంక జీ శ్రీజ, కే రిషిత వివిధ గుర్తులతో పోటీ చేశారు. ఎన్నికల ప్రిసైడింగ్ అధికారిగా కే మానస, పోలింగ్ అధికారులుగా రమ్య, వైష్ణవి, భావన వ్యవహరించారు. హెచ్ఎం అయిత నరసింహులు పర్యవేక్షించారు.

భూ సమస్యలను పరిష్కరించాలి : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 1 : ధరణిలో భూసమస్యలను బట్టి తహసీల్దార్ కార్యాలయాలలో సిబ్బందిని టీమ్‌లుగా విభజించి త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా అధికారులకు సూచించారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన తనిఖి చేశారు. ధరణి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న రైతుల భూముల సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ఎన్నికలకు సంబంధించిన కొత్త ఓటర్ల నమోదు ఫారం -6 , ఫారం 8 ద్వారా మార్పులు, చేర్పులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.

గురుకుల కళాశాల లెక్చరర్‌గా రమ

లెక్చరర్‌గా ఎంపికైన రమ

పాలకుర్తి, మార్చి 1: మండలంలోని లక్ష్మీనారాయణపురానికి చెందిన గిలకత్తుల రమ గురుకుల కళాశాల లెక్చరర్‌గా ఎంపికయ్యారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ గత సంవత్సరం ఆగస్టులో పరీక్ష రాశానని తెలిపారు. గత నెల 19న ఇంటర్వ్యూకు హాజరుకాగా, ఇటీవల నియామక పత్రం అందుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం చిల్పూరులోని కస్తూర్బాగాంధీ విద్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్నట్లు రమ వివరించారు. ఈ సందర్భంగా రమను ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందించారు.

భూసమస్యల పరిష్కారానికి కృషి : తహసీల్దార్

బచ్చన్నపేట, మార్చి 1 : మండలలోని వివిధ గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తహసీల్దార్ విశాలాక్షి రెవెన్యూ అధికారులను కోరారు. శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ దశల వారీగా భూ సమస్యలను పరిష్కరించాలని కోరారు. గ్రామాలవారీగా రైతులతో మాట్లాడాలని సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగులు శ్రీనివాస్, యాకన్న, సుమన్, డీటీ ఖాసీం, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

క్యాలెండర్ ఆవిష్కరణ

జనగామ రూరల్, మార్చి 1: నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లో నాలుగో తరగతి ఉద్యోగులు కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు శ్రీధర్, కార్యదర్శి మీసాల భాస్కర్, కోశాధికారి శేఖర్, దామోదర్, నారాయణ, సుధాకర్, జ్యోతి, సునీత, కనకతార, పద్మ, రేణుక, ఉదయ్ కుమార్, కృష్ణ, భిక్షపతి, యాకూబ్‌పాషా పాల్గొన్నారు.

ఎంవీ యాక్ట్‌ను కేంద్రం సవరించాలి : సీఐటీయూ

జనగామ రూరల్, మార్చి 1: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఎంవీ యాక్ట్-2019ను సవరించాలని తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్(సీఐటీయూ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాపర్తి రాజు, బొట్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం సంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పలువురు క్రూజర్, కారు డ్రైవర్లు సీఐటీయూలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రవాణారంగ కార్మికులకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. తెలంగాణలో 20 లక్షల మంది కిపైగా రవాణారంగంలో కార్మికులుగా పనిచేస్తున్నారని, వీరికి గుర్తింపు కార్డులు జారీ చేయాలని ఆయన కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు విజేందర్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కోడెపాక యాకయ్య, బూడిద గోపి, జోగు ప్రకాశ్, సునీల్, శ్రీకాంత్, మహేశ్, భిక్షపతి, నవీన్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

పాలకుర్తి రూరల్, మార్చి 1: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వావిలాల, దర్దేపల్లి, మల్లంపల్లి, పాలకుర్తి గ్రామాల్లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆమె భూ మి పూజ చేశారు. ఈ సందర్భంగా యశస్వినీరెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలుపుతానన్నారు. కార్యక్రమంలో పీఆర్ డీఈ చారి, ఏఈ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కుమార్ పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి : సీపీఎం

తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

బచ్చన్నపేట, మార్చి 1 : మండలంలోని పలు గ్రామాల్లో సొంతిళ్లు లేని పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి కోరారు. గోపాల్‌నగర్ పరిధిలోని అసైన్డ్ భూమి సర్వే నంబర్ 174 లోని భూమిని కేటాయించాలన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం తహసీల్దార్ విశాలాక్షికి వినతిప త్రం అందించారు. కనకారెడ్డి మాట్లాడుతూ పేదలకు 150గజాల చొప్పున స్థలం కేటాయించి, ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు చుంచు విజేందర్, బెల్లంకొండ వెంకటేశ్, రామగళ్ల అశోక్, పర్వతం నర్సింహులు, రాజు, ఐలయ్య, ఈదమ్మ, నరేశ్, బుచ్చమ్మ, శోభ, కరుణాకర్, నవనీత, మల్లయ్య, వెంకటయ్య, కవిత, బాబు, రవి పాల్గొన్నారు.


స్వయం పాలనలో పాల్గొన్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

కేశిరెడ్డిపల్లిలో స్వయం పాలన

బచ్చన్నపేట, మార్చి 1 : మండలంలోని కేశిరెడ్డిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. డీఈవోగా శ్రీకర్, ఎంఈవోగా అనీష్‌చారి, హెచ్ఎంగా సంకీర్తన, ఉపాధ్యాయులుగా సృజన, సిరి, వర్షిత, యశ్వంత్ వ్యవహరించారు. హెచ్ఎం కేశవరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో భయాన్ని తొలగించి వారిలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు స్వయంపాలన నిర్వహించామన్నారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు సత్తిరెడ్డి పాల్గొన్నారు.

గుజరాత్‌లో రోడ్డు ప్రమాదం

లింగాలఘనపురం వాసి మృతి

బెజ్జం కృష్ణ(ఫైల్)

లింగాలఘనపురం, మార్చి 1 : గుజరాత్ రాష్ట్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మండల కేంద్రానికి చెందిన యువకుడు మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపి